




సాహిత్య ముచ్చట్లు ఇవి... ఈ ముచ్చట్లు అనేవి భవిష్యత్‌లో ఒక తరాన్ని నిర్మించుకునే టటువంటి ముచ్చట్లు ఇవి.. ఒక విలువైనటువంటి సాహిత్యాన్ని ఎదగడానికి నిర్మించేటటువంటి ముచ్చట్లు ఇవి... పిల్లలు పాఠశాలలోని టీచర్లతో ఉన్న అనుబంధం లేక తెలుగు టీచర్‌తో ఉన్న అనుబంధం పెంచుకోవటం ద్వారా మంచి రచయితలుగా వస్తారు.. ఇప్పుడు కావాల్సింది పెద్దలు చెప్పే మాటలు అప్పటి అనుభవాలను పంచుకుంటూ నేటి తరానికి, రాబోయే తరానికి అందించాలి అంటే ఇలాంటి వేదికలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఒక తాత మనవడిని ఆడించాలి అంటే తాత మనవడిగా మారిపోవాలి.. అప్పుడే ఆ మనవడు బాగా ఆటలాడగలడు... కాబట్టి పిల్లలకు అవగాహన, ఆలోచన కలిగించే ఇలాంటి బాలచెలిమి ముచ్చట్లు కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం.

ఈ కార్యక్రమానికి ముందు డైరెక్టర్ గోపి దేశాయ్ దర్శకత్వం వహించిన "ముజ్‌సే దోస్తీ కరేగే" హిందీ షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. సన్నిహిత ఉమెన్ - గర్ల్ సొసైటీ పాఠశాల విద్యార్థులు పాల్గొని సందడి చేశారు. అనంతరం నిర్వహించిన ముచ్చట్లులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బాల సాహితీ అభిమానులు, తదితరలు పాల్గొన్నారు.

-ఆర్. పురుషోత్తం నాయుడు,
m : 9573041226
e : janata.rpnaidu@gmail.com



## బాలోత్సవం

అప్పుడప్పుడు
పిల్లల కన్నులెనుక సేద తీరాలనిపిస్తుంది
చిట్టిపాదాలపై మోకరిల్లి పావనమవ్వాలనిపిస్తుంది
పెదవుల కొమ్మలపై నవ్వుల ఆకులు కదిలినప్పుడు-
భూమికొక భ్రమణమౌతుంది...

అప్పుడే రెక్కలొచ్చిన పక్షులు
పడుతూ.., లేస్తూ.., విహరించినట్టు
పిల్లలమాటలు మనపై వాలగానే
మనలోని ఎడారి మహారణ్యమౌతుంది...

మనకు తెలియదు కాని..,
పిల్లల చేతుల్లో నదులుంటాయి
ఒక్కసారి ఆ చేతులతో మనల్ని స్పర్శించగానే
మనలోని నాడుల నదులు పరుగులుతీస్తాయి
అప్పుడు మనలో సూర్యోదయమౌతుంది...

పిల్లల చూపుల్లో వెన్నెలవర్షంబి
చీకటైన యదలోయలకు తడిగా చేరి
వెన్నెల మొక్కలు చిగురిస్తాయి
అప్పుడు మనలోకి ఆకాశం జారుతుంది...

ఆకాశంపై జీవితాన్నిలిఖించండి
మరీముఖ్యంగా బాల్యపు క్షణాలను
మట్టితో చేసిన అక్షరాలతో ప్రతిష్ఠించండి
జీవితాంతం బాల్యంలో జీవించినవాడే పరిపూర్ణుడు...

- లై
m : 9491977190
e : writer.lie9@gmail.com